# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

మంగళవారం | 10 జూన్ 2025 | పేజీలు 8


# సీఎం చంద్రబాబు వచ్చినా సరే.. బనకచర్ల ప్రాజెక్ట్‌ను అడ్డుకుని తీరుతాం



**హైదరాబాద్ పెన్ పవర్:** గోదావరి నదిపై ఏపీ ప్రభుత్వం నిర్మిస్తోన్న బనకచర్ల ప్రాజెక్ట్?ను ఎట్టి పరిస్థితుల్లో కట్టనివ్వమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు వచ్చినా సరే.. బనకచర్ల ప్రాజెక్ట్?ను అడ్డుకుని తీరుతామని తేల్చిచెప్పారు. బనకచర్ల ప్రాజెక్టుపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామన్నారు. ఏపీ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణాన్ని విరమించుకోవాలని సూచించారు. సోమవారం (జూన్ 9) మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో మంత్రి కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడారు. జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలోని కాళేశ్వరం విచారణ కమిషన్ ముందు హరీష్ రావు అన్ని అబద్ధాలే చెప్పాడని ఆరోపించారు.


పదేళ్ల పాలనలో కేసీఆర్ ఎన్నో అక్రమాలకు పాల్పడ్డాడని.. ఆరు లక్షల కోట్ల అప్పులు చేసి తెలంగాణను అప్పుల కుప్పగా మార్చాడని విమర్శించారు. రాబోయే మూడు సంవత్సరాల్లో ఎస్ఎల్బీసీ టన్నెల్ పూర్తిచేసి నీళ్లు అందిస్తామన్నారు. సొంత బిడ్డే కేసీఆర్ చుట్టూ దయ్యాలు ఉన్నాయని చెప్తుంది. అయినా కేసీఆర్?కు ఇంకా జ్ఞానోదయం కలగట్లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో ఐదు లక్షల ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేసి తీరుతామని.. కాంగ్రెస్ ప్రభుత్వం పేదోడి కలను నెరవేస్తుందన్నారు.

బీఆర్ఎస్ హయాంలో పదేళ్ల పాటు ఉమ్మడి నల్గొండ జిల్లాను కేసీఆర్ ఎండబెట్టారని మండిపడ్డారు. తాను మంత్రి అయ్యాక ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధికి రూ.1600 కోట్ల నిధులు

-2లో

# 27 మంది ఉపాధ్యక్షులు.. 69 మంది ప్రధాన కార్యదర్శులు..

# TPCC నూతన కార్యవర్గం ఇదే



**హైదరాబాద్ పెన్ పవర్:** టీపీసీసీ నూతన కార్యవర్గాన్ని ఏఐసీసీ ప్రకటించింది. టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్స్, జనరల్ సెక్రటరీ పదవులను భర్తీ చేసింది. ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఆదేశాల మేరకు సోమవారం (జూన్ 9) రాత్రి ఏఐసీసీ కార్యదర్శి (సంస్థాగత) కేసీ వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేశారు. 27 మంది ఉపాధ్యక్షులకు టీపీసీసీ కార్యవర్గంలో చోటు కల్పించారు. 69 మందిని టీపీసీసీ ప్రధాన కార్యదర్శులుగా నియమించారు. జనరల్ సెక్రటరీలుగా ఎమ్మెల్యేలు వెడ్మబొజ్జు, మట్టా రాగమయి, పర్నికా రెడ్డి నియమితులయ్యారు. ఉపాధ్యక్షులుగా ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్? ఛాన్స్ దక్కించుకున్నారు. టీపీసీసీ నూతన కార్యవర్గంలో ఒక ఎంపీ, ఐదుగురు ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎమ్మెల్సీలకు అవకాశం దక్కింది. టీపీసీసీ నూతన కార్యవర్గంలో అధిష్టానం సామాజిక న్యాయం పాటించింది. ఏకపక్షంగా కాకుండా అన్ని వర్గాలకు చోటు కల్పించింది. వర్కింగ్ ప్రెసిడెంట్ పదవులు లేకుండానే టీపీసీసీ కమిటీ ప్రకటించింది ఏఐసీసీ. వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్?కు భారీగా పోటీ ఉండటంతో ప్రస్తుతం ఈ నియామకాలను ఏఐసీసీ పక్కన పెట్టినట్లు తెలుస్తోంది. కాగా, తెలంగాణ పాలిటిక్స్?లో మంత్రి వర్గ విస్తరణ, టీపీసీసీ నూతన కార్యవర్గం ఈ రెండు అంశాలు గత కొద్ది నెలలుగా పెండింగ్?లో ఉన్న సంగతి తెలిసిందే.

-2లో

## మహారాష్ట్ర, సీడబ్ల్యూసీ అభ్యంతరాల వల్లే

# కాళేశ్వరం రీ డిజైన్ చేశాం

- కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరైన మాజీ మంత్రి హరీశ్ రావు
- సుమారు 40 నిమిషాల పాటు ప్రశ్నించిన జస్టిస్ పీసీ ఘోష్
- ప్రాజెక్టు రీడిజైన్‌కు గల కారణాలను వివరించిన హరీశ్
- తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత లేకపోవడం, మహారాష్ట్ర అభ్యంతరాలే ప్రధాన కారణాలని వెల్లడి

-2 లో

హైదరాబాద్ పెన్ పవర్:కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో చోటుచేసుకున్న అవకతవకలపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట మాజీ మంత్రి హరీశ్‌రావు హాజరయ్యారు. సుమారు 40 నిమిషాల పాటు సాగిన ఈ విచారణలో ప్రాజెక్టు రీడిజైనింగ్‌కు దారితీసిన పరిస్థితులు, బ్యారేజీల నిర్మాణం, నిధుల సమీకరణ వంటి పలు కీలక అంశాలపై హరీశ్ రావు కమిషన్‌కు తన వాదనలు వినిపించారు. ప్రాజెక్టు లేఅవుట్‌ను చూపిస్తూ



# రోడ్డెక్కిన 45 కొత్త ఎలక్ట్రిక్ బస్సులు..

## జెండా ఊపి ప్రారంభించిన మంత్రులు



**హైదరాబాద్ పెన్ పవర్:**సూర్యాపేట జిల్లాలో కొత్తగా 45 ఎలక్ట్రిక్ బస్సులు రోడ్డెక్కాయి. సూర్యాపేట ఆర్టీసీ డిపోలో 45 ఎలక్ట్రిక్ బస్సులను జెండా ఊపి ప్రారంభించారు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్. ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు పద్మావతి , సామెల్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ , ఎస్పీ నరసింహా, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పాల్గొన్నారు. బస్సులు ప్రారంభించిన తర్వాత బస్సులో ప్రయాణించారు మంత్రులు,ఎమ్మెల్యేలు. కాలుష్యం, డీజిల్ వాడకం తగ్గించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఈవీ బస్సులపై దృష్టి పెట్టింది. డీజిల్ వాహనాలను తగ్గించాలని

-2 లో

# మహారాష్ట్ర, సీడబ్ల్యూసీ అభ్యంతరాల వల్లే కాళేశ్వరం రీ డిజైన్ చేశాం

ఆయన వివరణ ఇచ్చారు.
రీడిజైన్‌కు బలమైన కారణాలు కాళేశ్వరం ప్రాజెక్టును రీడిజైన్ చేయడానికి ప్రధానంగా మహారాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) నుంచి వచ్చిన అభ్యంతరాలే కారణమని హరీశ్ రావు కమిషన్‌కు తెలిపారు. తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత తక్కువగా ఉందని, ఈ విషయాన్ని సీడబ్ల్యూసీ రెండు వేర్వేరు లేఖల ద్వారా తెలిపిందని, ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని సూచించిందని ఆయన అన్నారు. ఈ లేఖలను కూడా కమిషన్‌కు సమర్పించినట్లు చెప్పారు.
"తమ్మిడిహట్టి వద్దే బ్యారేజీ నిర్మించడానికి అన్ని ప్రయత్నాలు చేశాం. అప్పటి మహారాష్ట్ర కాంగ్రెస్ మంత్రిని కూడా కోరాం. కానీ, ఏకపక్షంగా పనులు మొదలుపెడితే ఖర్చు వృథా అవుతుందని వారు చెప్పారు" అని హరీశ్‌రావు వివరించారు. అనంతరం మహారాష్ట్రలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా నాటి సీఎం ఫడ్నవీస్‌ను కలిసి తమ్మిడిహట్టి వద్ద అనుమతి ఇవ్వాలని, ఎంత నష్టపరిహారమైనా చెల్లిస్తామని కోరినట్లు తెలిపారు."ఏడేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం (మహారాష్ట్ర, కేంద్రం, తెలంగాణలో) తమ్మిడిహట్టి ఒప్పందం కుదర్చడంలో విఫలమైంది. అలాంటిది మేమెలా ఒప్పుకుంటామని మహారాష్ట్ర ముఖ్యమంత్రి అన్నారు" అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే వాప్కోస్ సంస్థ ద్వారా సర్వే చేయించిన తర్వాత ప్రాజెక్టు స్థలాన్ని మార్చాల్సి వచ్చిందని కమిషన్‌కు స్పష్టం చేశారు.

**బ్యారేజీల నిర్మాణం, నిధుల సమీకరణపై వివరణ**

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం గురించి జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించగా, అన్ని ఆనకట్టల నిర్మాణానికి మంత్రివర్గ ఆమోదం ఉందని హరీశ్ రావు తెలిపారు. ఇంజినీర్ల సూచన మేరకే అన్నారం, సుందిళ్ల బ్యారేజీల డిజైన్‌లో
మార్పులు జరిగాయని, గతంలోనూ కొన్ని ప్రాజెక్టుల విషయంలో ఇలాంటి స్థల మార్పులు జరిగాయని ఆయన గుర్తు చేశారు. మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లికి నేరుగా నీటిని తరలించవద్దని విశ్రాంత ఇంజినీర్లు సూచించడంతో, వారి సలహా మేరకే స్థలం మార్చినట్లు వివరించారు.ప్రాజెక్టుకు అవసరమైన నిధుల సేకరణ కోసమే కాళేశ్వరం కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశామని, దీనికి కూడా మంత్రివర్గ ఆమోదం, ప్రభుత్వ గ్యారెంటీ ఉన్నాయని హరీశ్ రావు కమిషన్‌కు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలు, బ్యాంకుల నుంచే రుణాలు తీసుకున్నట్లు చెప్పారు. ఆనకట్టల్లో నీరు నిల్వ చేయాలని ఎవరు ఆదేశించారని ప్రశ్నించగా, ప్రాజెక్టుల్లో నీటి నిల్వ అనేది పూర్తిగా ఇంజినీర్లు
చూసుకునే సాంకేతిక అంశమని, ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని హరీశ్ రావు వివరించారు.విచారణ అనంతరం హరీశ్ రావు మాట్లాడుతూ, "కమిషన్ అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చాను. అన్ని ఆధారాలు సమర్పించాను. తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారని చాలా సేపు ప్రశ్నించారు. వాస్తవాలను వివరించాను" అని అన్నారు.

## సీఎం చంద్రబాబు వచ్చినా సరే.. బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకుని తీరుతాం

- మొదటి పేజి తరువాయి

మంజూరు చేశామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలనే కాదు.. చెప్పనివి కూడా చేస్తుందన్నారు. ఫోన్ టాపింగ్ వ్యవహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం సీరియస్?గా తీసుకోవడంతో.. బీఆర్ఎస్ డైరెక్షన్?లో దాక్కున్న ప్రభాకర్ రావు బయటికి వచ్చిండని ఆరోపించారు.

## బస్ పాస్ రేట్లు పెంచిన తెలంగాణ ఆర్టీసీ.. ఆర్డినరీ బస్ పాస్ ధర రూ.1150.. రేటు పెరిగాక ఎంతంటే..



హైదరాబాద్: తెలంగాణ ఆర్టీసీ బస్ పాస్ రేట్లను పెంచింది. సోమవారం నుంచి కొత్త బస్ పాస్ ధరలు అమల్లోకి వచ్చాయి. సాధారణ ప్రజల తీసుకునే బస్ పాసులతో పాటు, స్టూడెంట్ పాస్ ధరలను చార్జీలను కూడా ఆర్టీసీ పెంచింది. 20 శాతం పైగా బస్ పాస్ రేట్లను ఆర్టీసీ పెంచింది. 1150 రూపాయలుగా ఉన్న ఆర్డినరీ పాస్ ధర పెంపు తర్వాత 1400 రూపాయలకు చేరింది.
1300 ఉన్న మెట్రో ఎక్స్?ప్రెస్ పాస్ 1600 రూపాయలకు చేరింది. 1450 రూపాయలుగా ఉన్న మెట్రో డీలక్స్ పాస్ 1800 రూపాయలైంది. గ్రేటర్ హైదరాబాద్, గ్రీన్ మెట్రో ఏసీ పాస్ ధరలను కూడా ఆర్టీసీ పెంచింది. హైదరాబాద్ లో ఇటీవలే మెట్రో రైలు టికెట్ ఛార్జీలు కూడా పెరిగిన సంగతి తెలిసిందే. ఇలా.. బస్ పాస్ రేట్లు, మెట్రో టికెట్ రేట్లు పెరగడంతో ఉద్యోగులు, విద్యార్థులు అసంతృప్తి వ్యక్తం చేశారు. బస్ పాస్ రేట్ల పెంపుపై టీజీఎస్ ఆర్టీసీ మరోసారి ఆలోచన చేయాలని కోరుతున్నారు. హైదరాబాద్ మెట్రో రైలు టికెట్ ధరలు పెంచిన సమయంలో పెద్ద ఎత్తున విమర్శలొచ్చాయి. దీంతో.. పెంచిన ధరలపై 10 శాతం డిస్కౌంట్ ప్రకటించింది. అయితే.. ఎల్ అండ్ టీ సంస్థ.. అన్ని స్లాబ్లలో ఈ రాయితీని అమలు చేయకుండా మరోసారి చాకచక్యాన్ని ప్రదర్శించింది. టికెట్ కొనుగోలు సమయంలో చిల్లర సమస్యను సాకుగా చూపిస్తూ డిస్కౌంట్లలో గందరగోళం సృష్టించడం ప్రయాణికుల్లో తీవ్ర చర్చనీయాంశమైంది.

## 27 మంది ఉపాధ్యక్షులు.. 69 మంది ప్రధాన కార్యదర్శులు..

# TPCC నూతన కార్యవర్గం ఇదే

- మొదటి పేజి తరువాయి

15 నెలలుగా ఇవాళ, రేపు అంటూ ప్రచారం జరిగింది. జిల్లాల ప్రాతినిధ్యం, సామాజిక సమీకరణాలు, సీనియార్టీ, లాయల్టీ అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని మంత్రి వర్గ విస్తరణ, టీపీసీసీ నూతన కార్యవర్గం ఎంపికపై టీపీసీసీ, ఏఐసీసీ తీవ్ర కసరత్తు చేసింది. ఈ క్రమంలోనే 2025, జూన్ 8వ తేదీన మంత్రి వర్గ విస్తరణ చేపట్టింది ప్రభుత్వం. రాష్ట్ర కేబినెట్?లోకి కొత్తగా ముగ్గురు మంత్రులను తీసుకున్నారు. ఎమ్మెల్యేలు గడ్డం వివేక్, శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. మంత్రి వర్గ విస్తరణ జరిగిన 24 గంటల్లోనే టీపీసీసీ నూతన కార్యవర్గాన్ని కూడా ప్రకటించింది ఏఐసీసీ. సీఎం రేవంత్ రెడ్డి సోమవారం (జూన్ 9) ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తో దాదాపు గంటపాటు సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సమావేశంలో మంత్రి వర్గ విస్తరణ, టీపీసీసీ నూతన కార్యవర్గం, స్థానిక సంస్థల ఎన్నికలు, రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించినట్లు తెలిసింది. కేసీ వేణుగోపాల్ తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ ముగిసిన నిమిషాల వ్యవధిలోనే ఏఐసీసీ టీపీసీసీ కార్యవర్గాన్ని ప్రకటించింది.

## రోడ్డెక్కిన 45 కొత్త ఎలక్ట్రిక్ బస్సులు..

# జెండా ఊపి ప్రారంభించిన మంత్రులు

- మొదటి పేజి తరువాయి

ఇటీవల రేవంత్ రెడ్డి కూడా చెప్పారు. ఇందులో భాగంగానే ప్రభుత్వం సొంతంగానే ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేస్తోంది.
మహాలక్ష్మీ ఫ్రీ జర్నీ పథకం తెచ్చాక బస్సుల్లో విపరీతంగా రద్దీ పెరిగిపోయింది. బస్సులు సరిపోవడం లేదు. ఇప్పటికే ఆర్టీసీ బస్సులు మొరాయిస్తున్నాయి.వాటిని రిపేర్ చేయాలంటే ఎక్కువ ఖర్చు అవుతోంది. అందుకనే కొత్త బస్సులు కొనుగోలు చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తెస్తోంది ప్రభుత్వం.

# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి హైకోర్టులో చుక్కెదురు




**హైదరాబాద్ పెన్ పవర్:**బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి హైకోర్టులో చుక్కెదురైంది. ఆయనపై నమోదైన కేసును కొట్టేసేందుకు తిరస్కరించింది. పోలీసులు నమోదు చేసిన కేసులో 188 సెక్షన్ ను కొట్టేసిన కోర్టు.. మిగతా సెక్షన్లలో విచారణ ఎదుర్కోవాల్సిందేనని ఎమ్మెల్యేకు తేల్చిచెప్పింది.
2023 అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పాడి కౌశిక్ రెడ్డి ఓ ర్యాలీలో మాట్లాడుతూ.. తనను గెలిపించకపోతే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై నోడల్ అధికారి ఫిర్యాదు చేయగా కమాలపురం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. ప్రస్తుతం ఈ కేసు నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో పెండింగ్‌లో ఉంది. అయితే, ఈ కేసును కొట్టివేయాలంటూ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ ను విచారించిన హైకోర్టు.. కేసును కొట్టివేయలేమని పేర్కొంటూ పాడి కౌశిక్ రెడ్డి పిటిషన్ ను తోసిపుచ్చింది.

## కాకాణి పై మరో కేసు నమోదు

హైదరాబాద్ పెన్ పవర్:మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి రిమాండ్ సోమవారం తో ముగియడంతో కోర్టు కాకానికి మరొక 14 రోజులు రిమాండ్ పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది, ఇదే క్రమంలో కాకాని బెయిల్ పిటిషన్ ఈరోజు న్యాయస్థానం ముందుకు రాగా వాదోపవాదాలు విన్న న్యాయస్థానం బెయిల్ పిటిషన్ పై తీర్పు ఈనెల 11వ తేదీకి వాయిదా వేసింది.
కాకానిపై మరో కేసు నమోదు
కాకాని గోవర్ధన్ రెడ్డి కృష్ణపట్నం సమీపంలో అక్రమంగా ప్రైవేట్ చెక్ పోస్టు ఏర్పాటు చేసి కంపెనీల వద్ద అక్రమంగా భారీగా నగదు వసూలు చేశారు అని కొందరు ఇచ్చిన పిర్యాదు తో కాకాని గోవర్ధన్ రెడ్డి పై మరో కేసు నమోదు అయింది.

## మైనర్ బాలికపై అత్యాచారం కేసు
# ఐదుగురు అరెస్టు

హైదరాబాద్ పెన్ పవర్:ఏదుగుర్రాలపల్లి పల్లి లో మైనర్ బాలిక పై జరిగిన అత్యాచారం కేసులో నిందితులు అరెస్టు అయ్యారు. జిల్లా ఎస్పీ వి రత్న కేసు వివరాలు వెల్లడించారు.
నిందితులు అచ్చంపల్లి వర్ధన్ (21). తలారి మురళి (25) బడగోర్ల నందవర్ధన్ రాజ్ ఏ నందా, (23), అరెంచేరు నాగరాజు ఏ హర్యానా చెరువు నాగరాజు,(51), బోయ సంజీవ, (40) ,బుడిదా రాజన్న (49) లను సోమవారం అరెస్టు చేశామని అన్నారు. బాధితురాలి ఫిర్యాదు ఆధారంగా పోలీసులు సమగ్ర దర్యాప్తు చేసి, నిందితులపై ఈ కేసులోని నిందితులపై మరింత కఠినమైన కేసులు నమోదు చేసి, విచారణ చేపడుతున్నట్లు ఎస్పీ తెలిపారు.

## కరోనా కారణంగా నిలిచిపోయిన రైలు సర్వీసులను తక్షణమే ప్రారంభించాలి...

హైదరాబాద్ పెన్ పవర్: కరోనా కారణంగా నిలిచిపోయిన ప్యాసింజర్ మరియు ఎక్స్ప్రెస్ రైలు సర్వీసులను తక్షణమే ప్రారంభించాలని తుగ్గలి మండల సమితి సభ్యులు సోమవారం రోజున పెండేకల్ ఆర్.ఎస్ స్టేషన్ నందు ధర్నాను నిర్వహించారు.జూన్ 7,8 తేదీలలో రైలు సర్వీసులను ప్రారంభించాలని ప్రజల అభిప్రాయం కొరకు సంతకాల సేకరణను సిపిఐ పార్టీ నాయకులు నిర్వహించారు.అనంతరం సోమవారం రోజున తుగ్గలి మండల సమితి రైల్వే స్టేషన్ ఎదుట ధర్నాను నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ కరోనా సమయమప్పటి నుండి రైలు సర్వీసులు సరిగ్గా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలియజేశారు.వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లే పేద ప్రజలు,చదువుల కొరకు దూర ప్రాంతాలకు వెళ్లే విద్యార్థులు సరైన సమయంలో రైలు సర్వీసులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు రైల్వే ఉద్యోగులకు తెలియజేశారు. రాయలసీమ జిల్లా కేంద్రాలను కలుపుతూ రైలు సర్వీసులను తక్షణమే ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు.అదేవిధంగా ప్రజల సౌకర్యార్థం నూతన రైలు సర్వీసులను కూడా ప్రారంభించాలని వారు రైల్వే అధికారులకు డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నబి రసూల్,సిపిఐ మండల కార్యదర్శి సుల్తాన్,సిపిఐ నాయకులు సూరారెడ్డి, మాబు పీర,డీలర్ రాజశేఖర్,రైతు సంఘం నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ డెలివరీలోకి ర్యాపిడో ఎంట్రీ.. ఆ ఆఫర్లతో జొమాటో-స్విగ్గీకి షాక్..




హైదరాబాద్ పెన్ పవర్:రైడ్ హెయిలింగ్ వ్యాపారంలో సంచలనాలు సృష్టించిన ర్యాపిడో ప్రస్తుతం మరో ప్రభంజనం సృష్టించటానికి సిద్ధం అవుతోంది. కంపెనీ త్వరలోనే ఫుడ్ డెలివరీ వ్యాపారంలోకి కూడా అందుగుపెట్టాలని చూస్తున్నందున ఆ రంగంలోని స్విగ్గీ, జొమాటో కంపెనీ షేర్లు భారీ పతనాన్ని చూస్తున్నాయి. మొదట కేవలం టూవీలర్లతో రైడ్ హెయిలింగ్ ప్రారంభించిన ర్యాపిడో అంచెలంచెలుగా ఎదిగి ప్రస్తుతం కొత్త వ్యాపారంలోకి అడుగుపెట్టడం గమనార్హం.ర్యాపిడో ప్రస్తుతం పైలట్ ప్రాజెక్టు కింద కొన్ని రెస్టారెంట్లను ఫుడ్ డెలివరీ కోసం తమ ప్లాట్ ఫారంలో ఆన్ బోర్డ్ చేసుకుంటున్నట్లు వెల్లడైంది. దీని ఫలితంగా ప్రత్యర్థి కంపెనీలైన జొమాటో, స్విగ్గీ స్టాక్స్ నేడు 2 శాతానికి పైగా నష్టాన్ని చూశాయి. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ర్యాపిడో రూ.400 కంటే తక్కువ విలువైన ఆర్డర్లపై రూ.25 కమిషన్, అలాగే దీనికి పైన విలువ కలిగిన ఆర్డర్లపై రూ.50 కమిషన్ వసూలు చేయాలని చూస్తోంది. అంటే రెస్టారెంట్లు 8 నుంచి 15 శాతం మధ్య కమిషన్లు చెల్లించాల్సి ఉంటుందని వెల్లడించింది. అయితే ఇప్పటికే చాలా కాలంగా ఈ వ్యాపారంలో ఉన్న స్విగ్గీ, జొమాటో వంటి కంపెనీలు రెస్టారెంట్ల నుంచి 15 నుంచి 30 శాతం మధ్య కమిషన్లను ఛార్జ్ చేస్తున్నాయి. ర్యాపిడో దీనికి పూర్తి భిన్నంగా సగం కమిషన్లతో సేవలను షురూ చేయాలని చూస్తోంది. అలాగే రూ.150 కంటే తక్కువ విలువ కలిగిన ఫుడ్ ఐటమ్స్ జాబితా చేయాలని కోరుతోంది.దీనికి ముందు గతవారం నోయిడాకు చెందిన ఒక షాపు యజమాని జొమాటో నుంచి తనకు జీరో పేమెంట్స్ రావటం, తన ప్రమేయం లేకుండానే ప్రమోషన్స్ పేరుతో డబ్బు వసూలు చేయటంపై ఎక్స్ పోస్టులో విమర్శించారు. అలాగే కంపెనీ సీఈవోను ట్యాగ్ చేస్తూ చేసిన పోస్ట్ తెగ వైరల్ అయ్యింది. ఇప్పటి వరకు రెండు కంపెనీల చేతిలో కొనసాగిన పోటీ మూడో ఆటగాడి ఎంట్రీతో ఎలా మారబోతుందనే విషయంపై మార్కెట్లు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.

# మీ ఫోన్‌లో ఈ యాప్స్ ఉంటే డిలీట్ చేయండి : లైట్ తీసుకుంటే మీ డబ్బులు కొట్టేస్తారు..!




హైదరాబాద్ పెన్ పవర్:రోజురోజుకు పెరిగిపోతున్న టెక్నాలజీని అడ్డుపెట్టుకుని సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. లింక్?లు, ఓటీపీలు పంపి కోట్లకు కోట్లు కొల్లగొడుతున్నారు. మరికొందరు ఫోన్లకు ప్రమాదకరమైన మాల్వేర్లను పంపి వ్యక్తిగత డేటా, ఇతర వివరాలను కొట్టేసి జేబులు ఖాళీ చేస్తున్నారు. ఇంకొందరు హ్యాకర్లు వినియోగదారులకు ఎలాంటి డౌట్ రాకుండా గూగుల్ ప్లే స్టోర్?లో నకిలీ యాపులను సృష్టించి వాటి ద్వారా యూజర్ల ఫోన్లలోకి మాల్వేర్ పంపి సమాచారాన్ని దొంగిలిస్తున్నారు.
ఈ క్రమంలో ఆండ్రాయిడ్ యూజర్లకు సైబర్ సెక్యూరిటీ సంస్థ సీఆర్ఐఎల్ కీలక హెచ్చరికలు జారీ చేసింది. మీరు ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్ ఉపయోగిస్తే జాగ్రత్తగా ఉండాలని.. లేదంటే మీ పర్సనల్, ఫైనాన్షియల్ డేటా చోరీకి గురయ్యే అవకాశం ఉందని హెచ్చరించింది. సీఆర్ఐఎల్ తాజా నివేదిక ప్రకారం.. గూగుల్ ప్లే స్టోర్‌లోని 20 హానికరమైన యాప్‌లు స్మార్ట్‌ఫోన్ వినియోగదారులకు తీవ్రమైన ముప్పు కలిగిస్తాయని గుర్తించినట్లు తెలిపింది. ఈ నకిలీ యాప్?లు వినియోగదారుల సున్నితమైన సమాచారాన్ని దొంగలిస్తున్నాయని.. ఈ యాప్?లు మీ ఫోన్లో ఇన్?స్టాల్ చేసి ఉంటే వెంటనే వాటిని తొలగించాలని సీఆర్ఐఎల్ అప్రమత్తం చేసింది. ఒక వినియోగదారు యాప్‌ను డౌన్‌లోడ్ చేసిన తర్వాత అది వారి 12-పదాల రికవరీ పాస్ వర్డ్?ను నమోదు చేయమని అడుగుతుంది. ఆపై వినియోగదారు వాలెట్‌కు యాక్సెస్ పొందడానికి సైబర్ నేరస్థులు ఆ పాస్ వర్డ్?ను ఉపయోగించుకుంటారని సీఆర్ఐఎల్ వెల్లడించింది.
సైబర్ నేరస్థులు ఈ హానికరమైన యాప్‌లను ఎక్కువగా గేమింగ్, వీడియో ఎడిటింగ్ సాధనాలకు లింక్ చేయబడిన డెవలపర్ ఖాతాలను ఉపయోగించి అప్‌లోడ్ చేస్తున్నారు. ఈ యాప్‌లు తమ గోప్యతా విధానాలలో ఫిషింగ్ యూఆర్ఎల్?ను దాచిపెడతాయి. తద్వారా వినియోగదారులు సున్నితమైన సమాచారాన్ని నమోదు చేసేలా మోసగిస్తాయి. కాబట్టి.. ఆ యాప్?లు మీ ఫోన్లలో ఉంటే వెంటనే తొలగించడని సీఆర్ఐఎల్ హెచ్చరించింది.

# యోగాతో ఆరోగ్య ఆంధ్రాను సాధిద్దాం.!

**హైదరాబాద్ పెన్ పవర్:** శారీరక, మానసిక ఆరోగ్యం మరియు భావోద్వేగాల సమతుల్యతలు యోగాతోనే సాధ్యమని, అన్నమాచార్యుల వారి 617 వ జయంతిని పురస్కరించుకొని 617 మందితో తాళ్లపాక లో యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించామని, జిల్లా వ్యాప్తంగా 32000 మందితో యోగాసనాలు వేయించి అన్నమాచార్యుల వారికి ఘన నివాళి ఇచ్చామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. యోగాంధ్ర 2025 జిల్లాస్థాయి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం అన్నమయ్య జిల్లా, రాజంపేట మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన తాళ్లపాక లోని 108 అడుగుల అన్నమాచార్యుల విగ్రహం వద్ద జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆధ్వర్యంలో.. 617 మందితో అత్యంత ఆహ్లాదకర వాతావరణంలో యోగ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా మన రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా నేడు అన్నమయ్య జిల్లా, రాజంపేట మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన తాళ్లపాక లోని 108 అడుగుల అన్నమాచార్యుల విగ్రహం వద్ద 617 మందితో కలిసి యోగా ఆసనాలు వేయడం జరిగిందన్నారు. తొలి తెలుగు వాగ్గేయకారుడు, తిరుమలేశుని పై 32వేల సంకీర్తనలు రచించిన సంకీర్తనాచార్యుడు అన్నమయ్య నడయాడిన నేలలో... ఆయన పేరుతో అన్నమయ్య జిల్లా ఏర్పడిందని, ఈ ఏడాది మే 9న 617 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీ అన్నమాచార్యుల జయంతిని ఆయనను స్మరిస్తూ.. తాళ్లపాకలోని 108 అడుగుల అన్నమయ్య విగ్రహం వద్ద ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు 617 మందితో యోగాసనాలు వేసినట్లుగా పేర్కొన్నారు.

అలాగే తిరుమలేశుని పై 32వేల సంకీర్తనలు రచించి జగద్విఖ్యాతి పొందిన సంకీర్తనాచార్యుడు.. శ్రీ అన్నమయ్య కు ఘన నివాళిగా జిల్లా వ్యాప్తంగా గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలో 32 వేల మందితో యోగా కార్యక్రమం నిర్వహించామన్నారు. యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకుంటే శారీరకంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా ఎంతో పరిణితి చెందేలా ఉన్నతమైన జీవితం వైపు అడుగులు వేసే విధంగా మనకు ఎంతో ఉపకరిస్తుందని, నేడు ఇక్కడ వేసిన ఆసనాలను మరొక నెల రోజులపాటు అభ్యాసం చేస్తూ దానిని నిత్యజీవితంలో భాగం చేసుకోవాలన్నారు. తద్వారా సంపూర్ణ ఆరోగ్యం చేకూరి ఆరోగ్య ఆంధ్ర సాధ్యమవుతుందన్నారు. నేటి కార్యక్రమం విజయవంతంలో భాగస్వాములైన వారందరికీ కూడా కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఇందులో భాగంగా మొదట ఉదయం ఆరున్నర గంటలకు ప్రారంభమైన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా అన్నమాచార్య కీర్తనలను పాడి అలరించారు. రాజంపేట హైదర్ నగర్ కు చెందిన మహిజ వేసిన యోగాసనాలు అందరిని అబ్బురపరిచాయి. అనంతరం యోగా గురువు రంగనాథరెడ్డి యోగ కార్యక్రమంలో పాల్గొన్న వారందరితో వివిధ రకాల యోగ ఆసనాలు వేయించి ధ్యానం మరియు ప్రతిజ్ఞలతో యోగా కార్యక్రమాన్ని పూర్తి చేశారు.

ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు టిడిపి నాయకులు జగన్ మోహన్ రాజు, బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి, రాజంపేట సబ్ కలెక్టర్ నైడియా దేవి, రాజంపేట అడిషనల్ ఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే, జిల్లా పర్యాటక అధికారి నాగభూషణం, డి ఆర్ డి ఏ పి డి సత్యనారాయణ, డ్వామా పీడీ వెంకటరత్నం, పిఆర్, ఆర్అండ్బి, విద్యుత్ శాఖ ఎస్ఈలు దయాకర్ రెడ్డి, సహదేవరెడ్డి, డిఎంహెచ్ఓ ఉషశ్రీ, పశుసంవర్ధక శాఖ అధికారి, రాజంపేట మండలం ప్రత్యేక అధికారి గురు ప్రకాష్, రాజంపేట తహసిల్దార్, ఎంపీడీవో, మండల అధికారులు, పట్టణ ప్రముఖులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల ప్రక్రియ వేగవంతం చేయాలి







**హైదరాబాద్ పెన్ పవర్:**జిల్లాలోని వివిధ ప్రభుత్వ భవనాల నిర్మాణం మరమ్మతులు మౌలిక సదుపాయాల కల్పన వంటి పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.

సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియం ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులు, ఎంపీడీవోలతో ప్రభుత్వ భవనాల నిర్మాణం, మరమ్మతులు, మౌలిక సదుపాయాల కల్పన పై సమీక్షించారు.

వివిధ కార్యక్రమాలు,పథకాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు ప్రహరీ గోడలు, టాయిలెట్స్, కిచెన్ షెడ్, వివిధ ప్రభుత్వ భవనాల మరమ్మతులు, కొత్త భవనాల నిర్మాణాలకు పనులు మంజూరు చేశామని తెలిపారు. ఈ పనులకు సంబంధించిన గ్రౌండింగ్ 100 శాతం పూర్తి చేయాలన్నారు. ఏఈలు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనులు మొదలయ్యేలా చూడాలన్నారు. ఇది వరకే మొదలైన పనులను వేగవంతం చేసి రెండు నెలల్లో నిర్మాణం పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇంకా అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్వాడి కేంద్రాలను స్థానిక ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ భవనాలు, కమ్యూనిటీ హాల్లోకి తరలించాలని ఆదేశించారు. అక్కడ అవసరమైన మరమ్మతులు చేయిస్తామని, టాయిలెట్స్ నిర్మిస్తామని, నీటి వసతి కల్పిస్తామని అన్నారు. ఎంపీడీవోలు, సిడిపివోలు సమన్వయంతో తరలింపు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.

పాఠశాలలు ప్రారంభమవుతున్నందున మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు అన్ని ప్రభుత్వ పాఠశాలలను, వసతి గృహాలను శుభ్రం చేయించాలని ఆదేశించారు. వర్షం కారణంగా నీరు నిలవకుండా చూడాలని, తాగునీరు, విద్యుత్ సౌకర్యాలను తనిఖీ చేయాలని సూచించారు.

ప్రజావాణికి 304 దరఖాస్తులు:

ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. 304 మంది అర్జీలు సమర్పించగా కొన్ని దరఖాస్తులు అక్కడికక్కడే పరిష్కరించారు. ఆన్లైన్లో పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా అధికారులు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, జిల్లా రెవెన్యూ అధికారులు వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, డి.ఎం.డబ్ల్యూ.ఓ పవన్ కుమార్ పాల్గొన్నారు.

## 82ఆధునిక అంబేద్కర్‌లా సీఎం రేవంత్ రెడ్డి దళితుల పక్షాన నిలిచారు

**హైదరాబాద్ పెన్ పవర్:** బీ ఆధునిక అంబేద్కర్‌లా సీఎం రేవంత్ రెడ్డి దళితుల పక్షాన నిలిచి ప్రజా ప్రభుత్వ ఏర్పాటుతో దళిత, గిరిజనులకు స్వేచ్ఛ గాలి పీల్చే అవకాశం కల్పించారని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ప్రీతం అన్నారు.సోమవారం హ్గంది భవన్ లో మేదిఒయా సంమావేశం లో మాట్లాడుతూ అడ్లూరి లక్ష్మణ్, వివేక్ లను కేబినెట్‌లోకి తీసుకోవడం ద్వారా సాధారణ కార్యకర్తలకు సీఎం రేవంత్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గౌరవం అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దళితుల గొంతు నొక్కే ప్రయత్నం జరిగింది స్వరాష్ట్ర సాధనలో దళితులు, గిరిజనులు పోరాడిన త్యాగాలకు కాంగ్రెస్ స్ఫూర్తిదాయక గౌరవం బీఆర్ఎస్ పాలనలో ఎస్సీల భూములను పార్టీ కార్యాలయాల కోసం కేటాయించడం చిన్నచూపు చుసిన్దన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే స్పీకర్‌గా గడ్డం ప్రసాద్‌ను నియమించి దళితులను గౌరవించింది దళితుడిని డిప్యూటీ సీఎం, ఫైనాన్స్ మినిస్టర్‌గా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే దళితులకు గౌరవస్థానం కల్పించిన కాంగ్రెస్ పార్టీకి చరిత్రలో ప్రత్యేక స్థానం గత పదేళ్ల బిఆర్ ఎస్ పాలనలో లేని విధంగా కాస్మొటిక్ చార్జీలు 50 శాతం మెస్ చార్జీలు 200 శాతం పెంచిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. 50 చోట్ల 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ,సీఎం రేవంత్ రెడ్డిది ఎస్సీల సుదీర్ఘ 30 సంవత్సరాల కల ఎస్సీ వర్గీకరణను ఒక్క సంతకంతో పూర్తి చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీది కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ దుష్ప్రచారం మానేసి అభివృద్ధి పై చర్చకు రండి ఎంగిల మేతులకు ఆశపడి కాంగ్రెస్ ప్రభుత్వం పై దుష్ప్రచారం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరిఇంచారు. మిగిలిన కేబినెట్ బెర్త్ లతో పాటు కార్పొరేషన్ చైర్మన్లలో బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ సముచిత స్థానం కల్పిస్తుంది రాజీవ్ యువ వికాసం తో 5 లక్షల మందికి ఉపాధి కల్పించే ప్రయత్నం సీఎం రేవంత్ రెడ్డిని బలపరిచే విధంగా రాష్ట్ర వ్యాప్త పర్యటనలకు శ్రీకారం చుట్టబోతున్నట్లు తెలిపారు.

## భూమా అఖిలప్రియకు అస్వస్థత

**హైదరాబాద్ పెన్ పవర్:**దొర్నిపాడు మండలం గోవిందిన్నెలో ఓ జాతరకు వెళ్లి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న అఖిలప్రియ స్పృహతప్పి పడిపోయారు. ఉపవాస దీక్షలో ఉండడంతోనే స్పృహతప్పి పడిపోయినట్లు సమాచారం. ప్రస్తుతం ఆళ్లగడ్డ ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

## ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో యోగా ర్యాలీ

**హైదరాబాద్ పెన్ పవర్:**యోగాంధ్ర 2025 మాసోత్సవములలో భాగముగా సోమవారం పిడుగురాళ్ల పట్టణంలో ని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారిణి డాక్టర్ కే. మేఘమాల ఆధ్వర్యంలో యోగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. పిడుగురాళ్ల పట్టణంలోని 4, 7, 8 సచివాలయాల పరిధిలో యోగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. యోగా యొక్క ఆవశ్యకత, వాటి ఉపయోగాలు, మొదలగు విషయాల గురించి ఈ ర్యాలీలో డాక్టర్ మేఘమాల తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ శాఖ సిబ్బంది డి. బాబు, సచివాలయాల అడ్మిన్లు పి. వీరాంజనేయులు, వినయ్ కుమార్, రామకృష్ణ, ఆయా సచివాలయాల సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పూర్ణచంద్రరావు సహకారంతో గర్భిణీ లకు పౌష్టికాహారం

**హైదరాబాద్ పెన్ పవర్:** గర్భిణీలు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా ఉండకూడదని ప్రతి నెల గర్భిణీ స్త్రీలకు బలమైన పౌష్టికాహారం స్వచ్ఛంద సంస్థ వారువారు పంపిణీ చేయడం అభినందనీయమని అమరావతి సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఎం హరిబాబు అన్నారు. మండల కేంద్రమైన అమరావతిలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో జన చైతన్య సమితి ఆధ్వర్యంలో పెదకూరపాడు మండలం బుచ్చియ్యపాలెం గ్రామ మాజీ సర్పంచ్ పరుచూరి పూర్ణచంద్రరావు సహకారంతో సోమవారం గర్భిణీలు స్కానింగ్ కు,వివిధ పరీక్షల నిమిత్తం వచ్చిన మహిళలకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈసందర్భంగా తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి భాష్యం ఆంజనేయులు మాట్లాడుతూ గర్భిణీ లు ఇంటి వద్ద కూడా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని, వివిధ గ్రామాల నుండి వచ్చే గర్భిణీ స్త్రీలు ఆకలితో ఇబ్బందులు పడకుండా ఉండాలనే మంచి ఉద్దేశంతో పౌష్టికాహారాన్ని అందించేందుకు ముందుకు వచ్చిన పూర్ణచంద్రరావు అభినందనీయులనీ అన్నారు. గర్భిణీ స్త్రీలు డాక్టర్ల సూచనలను పాటిస్తే ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనిచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చయ్యపాలెం మాజీ సర్పంచ్ పరుచూరి పూర్ణచంద్రరావు,జన చైతన్య సమితి ప్రతినిధులు గంజిమాల విజయ్ బాబు, బెజ్జం నాగేశ్వరరావు, సమాచారం సిబ్బంది మేకల శ్రీనివాసరావు,షేక్ శంషుద్దీన్, ఎద్దూరి అశోక్ తదితరులు పాల్గొన్నారు. జన చైతన్య సమితి నిర్వాహకులు గర్భిణీలకు పెరుగన్నం, కోడిగుడ్లు,డ్రైఫ్రూట్స్ లడ్డులు,అరటి పళ్ళు,శనగ విత్తనాల లడ్డులు పంపిణీ చేశారు.

## ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని అరెస్ట్

**హైదరాబాద్ పెన్ పవర్:** : కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది గడిచి సూపర్ సిక్స్ పథకాలు వైఫల్యం చెందగా దానికి నిరసనగా వైసీపీ తలపెట్టిన వెన్నుపోటు దినం రాష్ట్రం అంతటా విజయవంతం కావడంతో దాన్ని కప్పి పుచ్చుకోవడానికి సాక్షి ఛానల్ సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు ను అక్రమ అరెస్ట్ చేశారని వైసీపీ రాష్ట్ర వైద్యుల విభాగం అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ ఆరోపించారు. ఈ సందర్భంగా సోమవారం విడుదల చేసిన వీడియో ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్ లో కొమ్మినేని అక్రమ అరెస్టును వైసీపీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇటీవల జరిగిన ఒక డిబేట్ కార్యక్రమంలో కృష్ణంరాజు అమరావతిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆ రోజే వైసిపి, సాక్షి ఛానల్ తరపున ఖండించామని గుర్తు చేశారు. ఎవరో ఒక వ్యక్తి చేసిన విమర్శలతో జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు పై అధికార పార్టీ ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టడం దుర్మార్గమన్నారు. గత ఏడాది కాలంగా జరిగిన ప్రభుత్వ వైఫల్యాలు కప్పిపుచ్చుకోవడానికి అందుకు నిరసనగా వైసీపీ తలపెట్టిన వెన్నుపోటు దినం సక్సెస్ అయిన నేపథ్యంలో దాన్ని డైవర్ట్ చేయడానికే శ్రీనివాసరావు మీద తప్పుడు కేసులు బనాయించారని విమర్శించారు. నేటికైనా కూటమి ప్రభుత్వం ఇలాంటి చర్యలను మానుకుని అభివృద్ధిపై దృష్టి సారించాలని డాక్టర్ అశోక్ కుమార్ హితవు పలికారు.

## ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మంత్రి పొన్నం ప్రభాకర్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:** ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభం అనంతరం బస్సులో ప్రయాణం చేసిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,మంత్రి పొన్నం ప్రభాకర్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎమ్మెల్యేలు పద్మావతి రెడ్డి, మందుల శామ్యూల్,టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, వ్యవసాయ కమిషన్ సభ్యులు వెంకన్న, ఇతర ముఖ్య నేతలు అధికారులు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.

చుట్టు ముట్టు సూర్యాపేట నట్ట నడుమ నల్లగొండ అని సూర్యాపేట కు ఉన్న ఖ్యాతిని గుర్తించి సూర్యాపేట కు 79 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించడం జరిగింది. 45 ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభించుకోవడం జరుగుతుందిరాబోయే కాలంలో మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజల సౌకర్యాలు దృష్టిలో పెట్టుకొని ఆర్టీసీ కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యం,ఆర్టీసీ సంస్థ పరిరక్షణ మూడు నినాదాలతో ముందుకు పోతుంది.

గతంలో నష్టాలబాట పట్టి గత 10 సంవత్సరాల్లో ఒక్క బస్సు కొనుగోలు చేయక, ఒక్క ఉద్యోగం కూడా నియామకం చేయని పరిస్థితి ఉండేది,

ఇప్పుడు వేలాది నూతన బస్సుల కొనుగోలు వేలాది ఉద్యోగాల నియామకాలు చేపడుతున్నామని అక్క చెల్లెళ్ల ఆశీర్వాదం ప్రభుత్వ నిర్ణయం మహా లక్ష్మి పథకం ద్వారానే



సాధ్యం అవుతుంది.

ఇప్పటి వరకు 182 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ లో ఉచితంగా ప్రయాణం చేశారు దాదాపు 6200 కోట్ల రూపాయలు వాళ్ళు అదా చేసుకున్నారు. మహిళలు హాస్పిటల్, గుడి కి ఎక్కడికి వెళ్లాలన్న ఉచితంగా ప్రయాణం చేస్తున్నారుదేవాలయాల దగ్గర రద్దీ కనిపిస్తుంది అంటే ఆర్టీసీ లో మహిళలకు ఉచిత ప్రయాణం ఇవ్వడమే. నెలకు 330 కోట్లు ఆర్టీసీకి ప్రభుత్వం ఇస్తుంది పిఎఫ్, సిసిఎస్ బకాయిలు ప్రభుత్వం చెల్లిస్తుంది. ఆర్టీసీ లాభాల బాటలో తీసుకుపోతుంది అంటే రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే

ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం చేస్తున్నాం.

వారి సమస్యలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి కార్మికుల సంక్షేమం వారి సేవలు గుర్తిస్తూనే ఆర్టీసీ సంస్థ పరిరక్షిస్తూ ముందుకు పోతున్నాం.

45 ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభిస్తున్నాం ఇవి సూర్యాపేట నుండి హైదరాబాద్, ఖమ్మం, హనుమకొండ తదితర ప్రాంతాల్లో ప్రయాణం చేస్తాయినల్గొండ కేంద్రంలో కూడా ఈవి బస్సులు ప్రారంభం చేసుకుంటున్నాం.

హైదరాబాద్, కరీంనగర్, నిజామాబాద్, వరంగల్ లలో ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభించాం. ఆర్టీసీ అంటే ప్రజలది ప్రభుత్వంది దీనిని పరిరక్షించుకోవాలిఎక్కడ గ్రామాల్లో చూసినా బస్సులు కావాలని అడుగుతున్నారు శాసన సభ్యులు బస్సులు అడుగుతున్నారు. నూతన బస్సుకు కొనుగోలు చేస్తున్నాం అన్ని మండలాలు జిల్లాలకు జిల్లాల నుండి రాజధానికి బస్సులు కనెక్ట్ చేస్తున్నాం.

## కాంగ్రెస్ పార్టీలో గ్రూపిజం కు ఎప్పుడూ తావు లేదు



**హైదరాబాద్ పెన్ పవర్:** గుజరాత్ లో ఏఐసీసీ ఆమోదించిన తీర్మానాన్ని ప్రజలకు వివరించడానికి, జిల్లా సమస్యలను తెలుసుకోవడానికి మరియు పార్టీ పునర్నిర్మాణ దిశగా చర్యలు తీసుకోవడానికి ఏపీ పీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి వై.ఎస్. షర్మిలారెడ్డి కడప పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి పిలుపునిచ్చారు.

సోమవారం ఇందిరా భవన్లో జరిగిన విలేకర్ల సమావేశంలో విజయ జ్యోతి మాట్లాడుతూ ం "కాంగ్రెస్ పార్టీ ఎన్నో పోరాటాలను చూసింది. తిరుగుబాటు చేసినవారిని ఎదుర్కొనడంలో కాంగ్రెస్ పార్టీ కి అనుభవం ఎక్కువ. పార్టీ లో గ్రూపులు రెండు మాత్రమే %-% ఒకటి పనిచేసే గ్రూపు, రెండోది పని చేయని గ్రూపు. గ్రూపిజాన్ని పార్టీ ఎప్పుడూ ప్రోత్సహించదు," అని స్పష్టం చేశారు. పీసీసీ అధ్యక్షురాలిగా వై.ఎస్. షర్మిలారెడ్డి పార్టీ శ్రేణులను ఒకతాటిపైకి తీసుకురావడానికి తీవ్రంగా కృషి చేస్తున్నారు. జూన్ 12న మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 5 గంటల వరకు కడప ఐ.ఎం.ఎ. హాల్లో జరగనున్న పార్టీవివిధ అంశాలపై సమీక్ష సమావేశాన్ని అత్యంత విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజయ జ్యోతి పిలుపునిచ్చారు. విలేకర్ల సమావేశంలో నియోజకవర్గ కోఆర్డినేటర్లు జమ్మలమడుగు, పొద్దుటూరు, కమలాపురం, పులివెందుల శివమోహన్ రెడ్డి, ఇర్ఫాన్ బాషా, మీగడ అశోక్ రెడ్డి, ధ్రువకుమార్ రెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి అలీ ఖాన్, సిరాజుద్దీన్, గౌస్ పీర్, సంజయ్ కాంత, రహమతుల్లా ఖాన్, రఫీఖ్ ఖాన్, మూరతోటి విజయకుమార్, సుశీల్ కుమార్, నీలం, గౌరీ, వెంకటస్వామి, ముబారక్ , ముబారక్, రాజశేఖర్ రెడ్డి, ఫైరోజ్, మహబూబ్ బాషా, శీలం గంగయ్య, తదితర నాయకులు హాజరయ్యారు. మైనుద్దీన్ ఖాన్, కమల్ భాష, తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి దోహదపడుతుందని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ అన్నారు సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం ఫిర్యాదుదారుల నుంచి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్ తో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. వారితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా నలుమూలల నుంచి పలువురు అర్జిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణిలో భూ సంబంధిత, హౌసింగ్, ఆసరా పింఛన్ల మరియు ఇతర అర్జిలు మొత్తం 88 వచ్చాయి. అర్జిదారులకు న్యాయం చేసి తిరిగి అర్జి పెట్టుకోకుండా పని చెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఇట్టి కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సభ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారినే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.

# కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలి

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ రాష్ట్రంలో మైనార్టీలను అధికార కాంగ్రెస్ పార్టీ రాజకీయంగా ఎదగకుండా బొంద పెడుతుందని ముస్లింలను కేవలం ఓటు బ్యాంక్ కోసం మాత్రమే వాడుకుంటుందని భారత రాష్ట్ర సమితి మాజీ వక్ఫ్ బోర్డు మెంబర్ షేక్ జహంగీర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. తెలంగాణలో మాయ మాటలతో 100 అబద్ధాల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ముస్లింలకు ఇచ్చిన హామీ డిక్లరేషన్ లో అనేక అంశాలు పొందపరచి అమలు చేస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా 45 నియోజకవర్గాలలో ముస్లింల ప్రభావం ఉందని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా రాష్ట్ర వ్యాప్తంగా 45 నియోజకవర్గాలలో ముస్లింలకు ఓటు బ్యాంకు కలిగి ఉందని ఆయన అన్నారు. అంతే కదా రాష్ట్రవ్యాప్తంగా 14 శాతం జనాభా కలిగిన ముస్లింలకు రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం లేదని అదేవిధంగా శాసనసభ ఎన్నికలలో ఎమ్మెల్యేలు కూడా ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన నాయకులు లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. గతంలో 10 సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన భారత రాష్ట్ర సమితి నాయకుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ముస్లింలకు టిఆర్ఎస్ పార్టీలో సముచిత స్థానం కల్పించిన సంగతి ఆయన గుర్తు చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రిగా రెవెన్యూ శాఖ మంత్రిగా హెూం శాఖ మంత్రిగా మహమూద్ అలీ పని చేశారని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలకు చట్టసభలలో అన్యాయం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతోమంది ముస్లిం మైనార్టీ ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు ఉన్నారని ఇప్పటికి కూడా చెక్కుచెదరకుండా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేసిన ముస్లిం మైనార్టీలను ఎందుకు ఈ రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం కల్పించలేదని ఆయన ప్రశ్నించారు. మంత్రివర్గ విస్తరణలో ముస్లిం మైనార్టీలకు ఈ ప్రభుత్వం మొండిచే చూపించడం దుర్మార్గమని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ముందు తప్పుడు హామీలు అమలు కానీ హామీలు సాధ్యం కానీ అనేక మోసపూరితమైన హామీలు ఈ ప్రభుత్వం ఇచ్చిందని ప్రజలు ఇప్పటికే ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తున్నారని ఆయన అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పడానికి ముస్లిం మైనార్టీ ప్రజలు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఆధునిక అంబేద్కర్‌లా సీఎం రేవంత్ రెడ్డి దళితుల పక్షాన నిలిచారు

**హైదరాబాద్ పెన్ పవర్:**
బీ ఆధునిక అంబేద్కర్‌లా సీఎం రేవంత్ రెడ్డి దళితుల పక్షాన నిలిఛి ప్రజా ప్రభుత్వ ఏర్పాటుతో దళిత, గిరిజనులకు స్వేచ్ఛ గాలి పీల్చే అవకాశం కల్పించారని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ప్రీతం అన్నారు.సోమవారం హ్గంది భవన్ లో మేదిఒయా సంమావేశం లో మాట్లాడుతూ అడ్లూరి లక్ష్మణ్, వివేక్ లను కేబినెట్‌లోకి తీసుకోవడం ద్వారా సాధారణ కార్యకర్తలకు సీఎం రేవంత్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గౌరవం అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దళితుల గొంతు నొక్కే ప్రయత్నం జరిగింది స్వరాష్ట్ర సాధనలో దళితులు, గిరిజనులు పోరాడిన త్యాగాలకు కాంగ్రెస్ స్ఫూర్తిదాయక గౌరవం బీఆర్ఎస్ పాలనలో ఎస్సీల భూములను పార్టీ కార్యాలయాల కోసం కేటాయించడం చిన్నచూపు చుసిన్దన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే స్పీకర్‌గా గడ్డం ప్రసాద్‌ను నియమించి దళితులను గౌరవించింది
దళితుడిని డిప్యూటీ సీఎం, ఫైనాన్స్ మినిస్టర్‌గా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే దళితులకు గౌరవస్థానం కల్పించిన కాంగ్రెస్ పార్టీకి చరిత్రలో ప్రత్యేక స్థానం గత పదేళ్ల బిఆర్ ఎస్ పాలనలో లేని విధంగా కాస్మొటిక్ చార్జీలు 50 శాతం మెస్ చార్జీలు 200 శాతం పెంచిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. 50 చోట్ల 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ,సీఎం రేవంత్ రెడ్డిది ఎస్సీల సుదీర్ఘ 30 సంవత్సరాల కల ఎస్సీ వర్గీకరణను ఒక్క సంతకంతో పూర్తి చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీది కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ దుష్ప్రచా
రం మానేసి అభివృద్ధి పై చర్చకు రండి ఎంగిల మేతులకు ఆశపడి కాంగ్రెస్ ప్రభుత్వం పై దుష్ప్రచారం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరిఇంచారు. మిగిలిన కేబినెట్ బెర్త్ లతో పాటు కార్పొరేషన్ చైర్మన్లలో బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ సముచిత స్థానం కల్పిస్తుంది రాజీవ్ యువ వికాసం తో 5 లక్షల మందికి ఉపాధి కల్పించే ప్రయత్నం సీఎం రేవంత్ రెడ్డిని బలపరిచే విధంగా రాష్ట్ర వ్యాప్త పర్యటనలకు శ్రీకారం చుట్టబోతున్నట్లు తెలిపారు.

# మారిన పరిస్థితులకు అనుగుణంగా

# ఆర్టిసిని ఆధునీకరిస్తున్నాం

**హైదరాబాద్ పెన్ పవర్:** మహాలక్ష్మి పథకం పేరిట ఉచిత ప్రయాణంతో కొందరు ఆందోళన చెందారని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. మహిళలు ఉచిత ప్రయాణం చేసినా ప్రభుత్వం ఆర్టిసికి డబ్బులు చెల్లించిందని అన్నారు. సూర్యాపేటలో ఆయన ఆర్టిసి డిపోలో ఎలక్ట్రికల్ బస్సులు ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టి మీడియాతో మాట్లాడుతూ.. ఆర్టిసిలో ప్రయాణించిన మహిళలకు 182 కోట్ల జీరో టికెట్లు జారీ చేసిందని తెలియజేశారు. ఆర్టిసికి ప్రభుత్వం రూ. 6,088 కోట్లు చెల్లించిందని, ఆర్టిసి బస్సులు పూర్తి సామర్థ్యంతో నడుస్తున్నాయని చెప్పారు.పూర్తి సామర్థ్యంతో నడుస్తున్నందునే ఆర్టిసి నిలదొక్కుకుందని పేర్కొన్నారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా ఆర్టిసిని ఆధునీకరిస్తున్నామని, ప్రజా ప్రభుత్వం



చొరవతోనే ఆర్టిసి లాభాల బాటతో నడుస్తోందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లేకపోతే ఆర్టిసి సంస్థ ఉండేది కాదని, హైదరాబాద్ ను కాలుష్య రహితంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఒఆర్ఆర్ లోపల 2,800 బ్యాటరీ బస్సులు తీసుకు వచ్చాం అని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

### భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు

## పరిష్కారానికి కృషి చేయాలి



**హైదరాబాద్ పెన్ పవర్:**సోమవారం జిల్లాలోని కథలాపూర్ మండలంలోని తంద్రియాల, గంభీర్ పూర్ గ్రామాలలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా ఫీల్డ్ విచారణ పూర్తి చేసిన ఫేత్ వార్ పహాని పాత రికార్డ్ వెరిఫికేషన్ పరిష్కరించాలని అధికారులకు సూచించారు.. వచ్చిన దరఖాస్తులలో విచారణ పూర్తయిన వాటిని వెంటనే ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు.

రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తుకు వాటి పూర్తి వివరాలు తీసుకోవాలని, భూ భారతి చట్ట ప్రకారం వాటి పరిష్కారానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు..

ఈ కార్యక్రమంలో కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారులు మధుసూదన్, దివాకర్ రెడ్డి, కథలాపూర్, తహసిల్దార్ వినోద్, రెవెన్యూ సిబ్బంది,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం కావడం ఖాయం..

### సుదర్శన్ రెడ్డి అనుచరుల హెచ్చరిక

**హైదరాబాద్ పెన్ పవర్:** బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి వరించకపోవడంతో.. ఆయన అనుచరులు, మద్దతుదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చే లోపు సుదర్శన్ రెడ్డికి తప్పకుండా మంత్రి పదవి ఇవ్వాలని స్థానిక కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. లేకపోతే నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం అవుతుందని హెచ్చరించారు. ఈ క్రమంలో పార్టీ పదవులకు మూకుమ్మడి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. సంతకాలతో కూడిన రాజీనామా లేఖలను పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌కు పంపారు.

### రాగల నాలుగురోజులు తెలంగాణలో

## ఈదురుగాలులతో వర్షాలు

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలో రాగల నాలుగురోజులు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ తెలిపింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వానలుంటాయని చెప్పింది. వాయువ్య ఉత్తరప్రదేశ్ పరిసర ప్రాంతాల నుంచి మధ్యప్రదేశ్, విదర్భ మీదుగా తెలంగాణ వరకు సగటు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతోందని పేర్కొంది. ఉత్తర తమిళనాడు నుంచి దక్షిణ మహారాష్ట్ర తీరం వరకు ఇంటీరియర్ కర్నాటక మీదుగా సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి విస్తరించి ఉందని పేర్కొంది.

# సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టు,

**హైదరాబాద్ పెన్ పవర్:**సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టయ్యారు. అమరావతి మహిళలను కించపరిచిన కేసులో హైదరాబాద్ జర్నలిస్టు కాలనీలోని ఆయన నివాసానికి వెళ్లిన ఏపీ పోలీసులు సాక్షి టీవీ యాంకర్ కొమ్మినేనిని అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్ నుంచి ఆయనను ఏపీకి తరలిస్తున్నారు. కొమ్మినేనిపై తుళ్లూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఓ టీవీ ఛానెల్‌లో డిబేట్ సందర్భంగా రాజధాని ప్రాంతంపై, అమరావతి మహిళలపై అసభ్య వ్యాఖ్యలు చేశారని రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ కంభంపాటి శిరీష ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. దళిత మహిళలను అవమానించారన్న ఫిర్యాదుతో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, ఇతర సెక్షన్ల కింద తాడికొండ పోలీసులు కేసు నమోదు చేశారు. సాక్షి టీవీపై సైతం కేసు నమోదు అయింది. మహిళలపై అనుచిత వ్యాఖల చేసిన కేసులో కృష్ణంరాజు, కొమ్మినేని శ్రీనివాస్, సాక్షి యాజమాన్యంపై ఎఫ్ఐఆర్ నమోదు అయింది. 79, 196(1), 353(2), 299, 356(2), 61(1)%BNS, 67 ITA-2008, 3(1)(U), SC, ST POA Act సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు పోలీసులు. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఎలా అరెస్ట్ చేస్తారని తనను అరెస్ట్ చేయడానికి వచ్చిన పోలీసులను కొమ్మినేని శ్రీనివాసరావు ప్రశ్నించారు. ఎలాంటి సెర్చ్ వారెంట్ ఎందుకు వచ్చారని సైతం పోలీసులను గట్టిగా అడిగారు. మీపై ఎఫ్ఐఆర్ నమోదు అయింది, కేసు దర్యాప్తులో భాగంగా అరెస్ట్ చేసినట్టు పోలీసులు ఆయనకు తెలిపారు. తనను ఏ కేసులో అరెస్ట్ చేస్తున్నారని ప్రశ్నించినా పోలీసులు తనకు సమా ధానం చెప్పలేదని వాపోయారు. ఎఫ్ఆర్ కాపీని చూపించిన వెంటనే ఆయనను అరెస్టు చేసి పోలీసు వాహనంలో విజయవాడకు తరలిస్తున్నా రు. ఇటీవల డిబేట్ సందర్భంగా అమరావతి మహిళలు వేశ్యలు అంటూ విశ్లేషకులు కృష్ణం రాజు చేసిన వ్యాఖ్యల్ని సాక్షి యాజమాన్యం ఇప్పటికే ఖండించినట్లు ఆయన తెలిపారు. ఇలాంటి వ్యాఖ్యలు సరికాదని, సమస్యలు కొని తెచ్చుకోవడమేనని కొమ్మినేని శ్రీనివాసరావు సైతం ఆ వ్యాఖ్యల్ని

ఖండించారని చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాం గం ద్వారా పాలన సాగిస్తుందని కొమ్మినేని అన్నారు. తాను సీనియర్ సిటిజన్‌నని, సీనియర్ జర్నలిస్ట్‌నని.. అయినా తన వరకు రెడ్‌బుక్ రాజ్యాంగం వచ్చిందని వ్యాఖ్యానిం చారు. తనపై నమోదైన కేసుకు సంబంధించి వివరాలు, ఫిర్యాదుదారు వివరాలు పోలీసులు చెప్పడం లేదన్నారు. ప్రజాగళాన్ని వినిపించేం దుకు తాను డిబేట్ లలో పాల్గొంటానని.. తనను అడ్డుకోవడం ప్రజాస్వామ్య ఉల్లంఘనేనని తన అరెస్ట్ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అన్నారు.

# వీడిన అనంతపురం విద్యార్థిని తన్మయి హత్య కేసు

**హైదరాబాద్ పెన్ పవర్:**

అనంతపురంలో ఇంటర్ సెకండియర్ విద్యార్థిని తన్మయి దారుణ హత్య కేసును పోలీసు చేధించారు. నరేష్ అనే యువకుడ్ని అరెస్టు చేసినట్లుగా తెలుస్తోంది. అతను తన్మయిని ప్రేమ పేరుతో మోసం చేసినట్లుగా గుర్తించారు. పెళ్లి చేసుకోమని ఒత్తిడి తెచ్చిన తన్మయిని అడ్డు తొలగించుకోవాలని నరేష్ చంపేశాడు. నరేష్‌కు అప్పటికే పెళ్లయిపోయి ఉండడంతో అడ్డు తొలగించుకునేందుకు ప్లాన్ చేశాడు. ఈ క్రమంలోనే నిర్మానుష్య ప్రాంతానికి తన్మయిని తీసుకెళ్లి బండరాయితో మోది చంపినట్లు గుర్తించారు. సీసీ టీవీ కెమెరా దృశ్యాల ఆధారంగా తన్మయిని నరేష్ తీసుకెళ్లినట్లుగా పోలీసులు గుర్తించి దర్యాప్తు చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. విద్యార్థిని తన్మయ్ కనబడటం లేదని 4వ తేదీన ఆమె తల్లితండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదే రోజు మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేశారు. 3న ఒక యువకుడితో రాత్రి 9 గంటల సమయంలో బైక్ పై వెళ్లినట్లు సీసీ కెమెరా దృశ్యాలు లభించాయి. తన్మయి కాల్ హిస్టరీ, ఇన్‌స్టా డేటాను పరిశీలించిన పోలీసులు ఇద్దరు యువకుల్ని అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించిన తర్వాత పోలీసులు అసలు నిందితుడ్ని గుర్తించారు. నరేష్ అనే యువకుడు భయపడి అంతా చెప్పేశాడు. తానే తన్మయిని చంపేశానని చెప్పాడు. ఆధారాలన్నీ నరేష్ చెప్పిన దానికి సరిపోలడంతో హత్య కేసులో మిస్టరీ వీడిపోయినట్లయింది. హత్య గురించి తెలిసిన వెంటనే హోంమంత్రి అనిత జిల్లా ఎస్పీతో మాట్లాడారు. నిందితులను తక్షణం అరెస్టు చేయాలని ఆదేశించారు. ఈ ఘటనపై నారాలోకేష్ కూడా స్పందించారు. అనంతపురం రామకృష్ణ కాలనీకి చెందిన ఇంటర్ విద్యార్థిని తన్మయి హత్య ఘటన నన్ను తీవ్రంగా కలచి వేసింది. దుండగులు రాక్షస ప్రవృత్తితో మృతదేహాన్ని పెట్రోల్ పోసి తగులబెట్టడం షాక్ కు గురిచేసింది. కూటమి ప్రభుత్వంలో ఉన్మాదులు, సైకోలకి తావులేదు. ఇంటర్ విద్యార్థిని తన్మయి హత్య కేసులో నిందితులను కఠినంగా శిక్షిస్తాం. హత్యకు గురైన సోదరి కుటుంబానికి అన్నివిధాలా అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. అంతకు ముందు వైసీపీ అధినేత జగన్ కూడా స్పందించారు. రాష్ట్రంలో మహిళలకు, బాలికలకు రక్షణ, భద్రత లేకుండా పోయింది. శాంతి భద్రతల నిర్వహణలో కూటమి ప్రభుత్వం వైఫల్యం ఇలాంటి దారుణాల రూపంలో ప్రతిరోజూ కనిపిస్తూనే ఉంది. అనంతపురంలో ఇంటర్మీడియట్ చదువుతున్న గిరిజన బాలిక సాకె తన్మయిని అత్యంత దారుణంగా హత్యచేశారని ఆరోపించారు. ఆరు రోజుల క్రితం ఫిర్యాదు వచ్చినా సరే ఎందుకు పట్టించుకోలేదు? అసలు రాష్ట్రంలో కేసుల దర్యాప్తు మీద, నేరాల అదుపుమీద అసలు దృష్టి ఉందా? కేవలం రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు, డైవర్షన్ పాలిటిక్స్ తప్ప.. ఈ ప్రభుత్వానికి ప్రజల రక్షణపట్ల బాధ్యత అనేది ఉందా? తన్మయి హత్యా ఘటనకు ముఖ్యమంత్రి, ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ కేసును చాలెంజింగ్ తీసుకున్న పోలీసులు నిందితుడ్ని గంటల్లోనే అరెస్టు చేశారు. ప్రేమికుడని గుడ్డిగా నమ్మి వెళ్లి తన్మయి ప్రాణాలు కోల్పోయింది.

# క్యాన్సర్ తో బాధపడే నిరుపేదలకు జగ్గ రెడ్డి అపన్న హస్తం

**హైదరాబాద్ పెన్ పవర్:** క్యాన్సర్ తో బాధపడే నిరుపేదలకు పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గ రెడ్డి అపన్న హస్తం అందించారు. సంగారెడ్డి పట్టణం లో నీ సోమేశ్వర వాడ కు చెందిన రాణి కిబ్రెస్ట్ క్యాన్సర్ వచ్చింది. విష్యం తెలుసుకున్న జగ్గ రెడ్డి క్యాన్సర్ పేషంట్ ఇంటికి వెళ్లలి పరామర్శించారు. %వవ% సందర్బంగా జగ్గ రెడ్డి మాట్లాడుతూ క్యాన్సర్ ట్రీట్ మెంట్ లక్షల రూపాయల తో కూడుకున్న వ్యవహారం కావడం తో పేద లు ఆర్థికం గా చితికిపోతున్నరు. తన నియోజకవర్గం లో క్యాన్సర్ తో బాధపడే నిరుపేద లకు ట్రీట్ మెంట్ కోసం ఆర్థిక సహకారం అందించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఈ సందర్బంగా క్యాన్సర్ పేషంట్ రాణమ్మ కు ట్రీట్ మెంట్ కోసం నాలుగు లక్షలు రూపాయల ఆర్థిక సహాయం జగ్గారెడ్డి అందించారు సంగారెడ్డి పట్టణం లో నీ సోమేశ్వర




వాడ కు చెందిన రాణి కిబ్రెస్ట్ క్యాన్సర్ వచ్చింది ట్రీట్ మెంట్ కోసం ఆర్థిక సహాయం నాలుగు లక్షలు అందించాను స్పెసిఫిక్ గా మీడియా ముందుకు రావడానికి కారణం క్యాన్సర్ అనేది ఎవ్వరికీ రావొద్దు క్యాన్సర్ బాధితుల ది టెన్షన్ లతో కూడిన జీవితం క్యాన్సర్ ట్రీట్ మెంట్ లక్షల రూపాయల తో కూడుకున్న వ్యవహారం కావడం తో పేద లు ఆర్థికం గా చితికిపోతున్నరు లక్షల రూపాయల ఖర్చు చేసినా కొన్ని సందర్భాల్లో బతకడం లేదు... ఆ పేషంట్ ట్రీట్ మెంట్ కోసం అప్పులు చేసిన ఆ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు నా నియోజకవర్గానికి చెందిన ఆర్థిక స్థోమత లేని పేద క్యాన్సర్ పేషెంట్ల కు ఆర్థిక సహకారం అందించాలని నిర్ణయించుకున్నా ను మొన్న సదాశివపేట లో క్యాన్సర్ పేషంట్ కు 10 లక్షల రూపాయలు, ఈరోజు సంగారెడ్డి పట్టణానికి చెందిన క్యాన్సర్ పేషంట్ కు 4 లక్షల రూపాయలు ఆర్థిక సహకారం అందించాను . నా వద్దకు ఆరోగ్య సమస్య ల ట్రీట్ మెంట్ కోసం సహాయం కావాలని ఎంతోమంది వస్తారు.. వారికి నా ద్వారా సహాయం అందుతుంది. కానీ ఎన్నడూ మీడియా లో రా దు. అది నాకిష్టం ఉండదు ఇలా మీడియా ముందుకు రావడానికి ప్రధాన కారణం రాష్ట్రం లో ఎంతో మంది దాతలు ఉన్నారు.

# కాళేశ్వరం కమిషన్‌కు ఆన్సర్లే కాదు, ఆధారాలు ఇచ్చా



**హైదరాబాద్ పెన్ పవర్:** ఉమ్మిడి హెట్టి నుండి మేడిగడ్డకు బ్యారేజ్ మార్చడం దగ్గరి నుంచి కమిషన్ అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పాను, ఆధారాలతో సమాధానాలను కాళేశ్వరం కమిషన్ చైర్మన్‌కు అందించానని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. కమిషన్ విచారణకు హాజరై రాజకీయాలు మాట్లాడటం సరికాదని, రాజకీయాలు ఏమైనా ఉంటే రేపు మాట్లాడుతామన్నారు. అదే సమయంలో అన్ని నిజాలే చెప్పానని విచారణలో అడిగిన ప్రశ్నలు, సమాధానాలను హరీష్ రావు బి ఆర్ కే భవన్ మీడియా పాయింట్ వద్ద వివరించారు. కాళేశ్వరంపై దుష్ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టుకు అనుబంధ ప్రాజెక్టులు చేపట్టిన విషయాన్ని, సీఎం రేవంత్ రెడ్డి చేసిన గంధమల్ల ప్రాజెక్టు శంకుస్థాపన గురించి సైతం ప్రస్తావించారు.

1. తమ్మిడి హెట్టి నుండి మేడిగడ్డకు బ్యారేజ్ ను ఎందుకు మార్చారు అనేదానిపై చాలాసేపు డిస్కషన్.

దానికి నేను కొత్తగా ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వం తమ్మిడి హట్టి దగ్గరే ప్రాజెక్టు కట్టడానికి అన్ని రకాల ప్రయత్నం చేసాము. ఇరిగేషన్ మంత్రిగా రివ్యూ చేసినప్పుడు ప్రాణాహిత ప్రాజెక్టు 7 ప్యాకేజీలు 27 భాగాలుగా టెండర్లను పిలిచింది గత కాంగ్రెస్ ప్రభుత్వం. తల పనులు స్టార్ట్ చేయకుండా తోక పనులను కాంగ్రెస్ ప్రభుత్వం తవ్వింది. మహారాష్ట్ర కాంగ్రెస్ ఇరిగేషన్ మంత్రి హసన్ ముష్రఫ్ ని తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైన నెలకే వెళ్లి కలిసింది. తమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి అనుమతి ఇవ్వండని అప్పటి మహారాష్ట్ర కాంగ్రెస్ మంత్రి హసన్ ముష్రఫ్ ను కోరాం. ఇరిగేషన్ మంత్రిగా ఉన్నటువంటి హాసన్ ముష్రఫ్.. చాలా రోజులుగా ముంపు గ్రామాల ప్రజలు మా ప్రభుత్వంపై నిరసన కార్యక్రమాలు చేస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లో మేము ప్రాజెక్టు 152 మీటర్ల ఎత్తులో నిర్మాణానికి ఒప్పుకోమని తేల్చి చెప్పారు. ఇదే విషయాన్ని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి చౌహాన్ అప్పటి ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డికి ఈ ప్రాజెక్టు 152 మీటర్ల ఎత్తులో నిర్మించడానికి ఒప్పుకోమని తేల్చి చెప్పారని చెప్పినట్లు గుర్తుచేశారు. ఈ విషయాన్ని కూడా కమిషన్ దృష్టికి తీసుకు వెళ్ళాము. మహారాష్ట్ర, తెలంగాణ మధ్య తమ్మిడి హట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి ఐదారు మీటింగ్లు జరిగాయి. మహారాష్ట్రలో కాంగ్రెస్ ప్రభుత్వం పోయి బీజేపీ ప్రభుత్వం వచ్చినాక నీటిపారుదల మంత్రిని కలిసి మళ్లీ తమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి సహకరించాలని, తెలంగాణకు నీటి అవసరం ఉందని కోరడం జరిగింది. స్వయంగా కేసీఆర్ మహారాష్ట్ర వచ్చి అప్పటి గవర్నర్ విద్యాసాగర్ సమక్షంలో బిజెపి ముఖ్యమంత్రి ఫడ్నవీస్ ని కలిశారు. అనేక విధాలుగా మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ని కెసిఆర్ విజ్ఞప్తి చేశారు. ఏడేండ్లు మాకంటే ముందు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బిజెపి పార్టీ తరపున ఈ ప్రాజెక్టు నిర్మాణానికి వ్యతిరేకిస్తూ అనేక పోరాటాలు చేసింది తానేనని ఇప్పుడు ఆ ప్రాజెక్టుకు పర్మిషన్ ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వలేమని ఫడ్నవీస్ తేల్చి చెప్పారు. కేంద్రంలో కాంగ్రెస్, మహారాష్ట్రలో కాంగ్రెస్, ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ 7 సంవత్సరాలు అధికారంలో ఉంటే ఒక్క అనుమతి కూడా సాధించలేదు. ఒక్క అంతర్రాష్ట్ర ఒప్పందం చేసుకోలేదు. ఒక గుంట భూమిని కూడా సేకరించలేదు. తమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. తెలంగాణ ప్రాంతం నుంచి మంత్రులుగా ఉన్న కోమటిరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి పట్టించుకోలేదు. సెంట్రల్ వాటర్ కమిషన్ తమ్మిడి హట్టి వద్ద నీటి లభ్యత లేదు అని ప్రాజెక్టు నిర్మాణానికి ప్రత్యామ్నాయం చూసుకోవాలని లేఖ రాసింది. అదేవిధంగా %జబెజ% తమ్మిడిహట్టి ప్రాజెక్టులో ప్రతిపాదించిన రిజర్వాయర్ల సామర్థ్యం కూడా సరిపోదని సామర్థ్యానికి సరిపోయే రిజర్వాయర్లను పెంచుకోవాలని ఉత్తరం రాసింది. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వ సంస్థ వ్యాప్కోస్ ని బ్యారేజ్ నిర్మాణ స్థల ఎంపిక చేయాలని కేసీఆర్ కోరారు. కేంద్ర సంస్థ వాప్కోస్ లాడార్ సర్వే చేసి, ఎగ్జామిన్ చేసి మేడిగడ్డ వద్ద నీటి లభ్యత ఉంది అక్కడ ప్రాజెక్టు నిర్మాణం చేసుకోవచ్చని తెలిపింది. వాప్కోస్, సెంట్రల్ వాటర్ కమిషన్, ఇంజనీర్ల సూచన మేరకు మేడిగడ్డ వద్ద ప్రాజెక్ట్ నిర్మాణం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడేండ్లుగా పొరుగు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించలేదు. అదేవిధంగా మహారాష్ట్రలో ముంపుకు గురవుతున్న చోట చాప్రాల్ వైల్డ్ లైఫ్ ఉంది. వైల్డ్ లైఫ్ అనుమతులు లభించాలంటే కనీసం 10 సంవత్సరాలు సుప్రీంకోర్టులో కొట్లాడాల్సి వస్తుంది. నీళ్లు లేనిచోట కాంగ్రెస్ ప్రాజెక్ట్ ప్రతిపాదిస్తే నీళ్లు ఉన్నచోట ప్రాజెక్టును బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిపాదించడం జరిగింది. అన్ని రకాల ఆధారాలు మహారాష్ట్ర ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి రాసిన ఉత్తరాలు, జీవోలు అన్నీ కమిషన్కు సమర్పించాం.

2. కాళేశ్వరం కార్పొరేషన్ కి అనుమతి ఉందా

కాళేశ్వరం కమిషన్కు స్పష్టంగా అనుమతి ఉన్న విషయాన్ని అన్ని ఆధారాలతో సమర్పించడం జరిగింది.

3. అన్నారం, సుందిళ్ల బ్యారేజీ లోకేషన్ మార్పుల గురించి అడిగారు.

అది పూర్తిగా టెక్నికల్ నిర్ణయం. ఇంజనీర్ల డీటెయిల్ సర్వే ఆధారంగా బ్యారేజ్ లోకేషన్ మారింది. ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ వాళ్ళు తీసుకునే నిర్ణయమని చెప్పాను.

దేశంలో ఇలా అనేక ప్రాజెక్టుల నిర్మాణ విషయంలో జరుగుతుంది వాటికి సంబంధించిన ఆధారాలు కూడా కమిషన్ కి సమర్పించడం జరిగింది.

4. ఈ ప్రాజెక్టులో రిజర్వాయర్లకు కెపాసిటీ ఎంత..

141 టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్ నిర్మించామని చెప్పడం జరిగింది.

కాళేశ్వరంపై పిచ్చికూతలు కూస్తూ కూలేశ్వరం అని మాట్లాడుతున్నారు

కాళేశ్వరంలో 100 భాగాలు ఉన్నాయి. అన్ని ఇంటెక్ట్ ఉన్నాయి

**కాళేశ్వరం ప్రాజెక్టులో...**

3 బ్యారేజీలు ,15 రిజర్వాయర్లు ,19 సబ్ స్టేషన్లు 21 పంప్ హౌజులు, 203 కిలోమీటర్ల సొరంగాలు 1531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్స్, 98 కిలోమీటర్ల ప్రెజర్ మెయిన్స్, 141 టిఎంసీల స్టోరేజ్ కెపాసిటీ,530 మీటర్ల ఎత్తుకు లిఫ్ట్. 240 టిఎంసీల నీటి వినియోగం... పూర్తిగా ఇవన్నీ ఇంటాక్ట్ ఉన్నాయి..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గంధమల్ల ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టుకు నీళ్లు మల్లన్న సాగర్ నుంచి పోతాయి. మల్లన్న సాగర్ కాళేశ్వరం ప్రాజెక్టులో భాగం. హైదరాబాద్ మూసీ సుందరీకరణకు మల్లన్న సాగర్ నుంచి నీళ్లు తరలిస్తామంటున్నారు. ఆ మల్లన్న సాగర్ కాళేశ్వరంలో అంతర్భాగం. అదేవిధంగా హైదరాబాద్ కు తాగునీటిని మల్లన్న సాగర్ నుంచి ఇస్తామంటున్నారు అది కాళేశ్వరంలో భాగం కాదా. మల్లన్న సాగర్ పై ఆధారపడ్డ గంధమల్లకు టెండర్లు పిలిచి శంకుస్థాపన చేస్తారు. మరో పక్క కాళేశ్వరం కూలింది అని దుష్ప్రచారం చేస్తారు. కాళేశ్వరం ఎప్పటికైనా తెలంగాణకు జీవధార. ఈ విషయం తెలంగాణ ప్రజలకు అర్థమైంది. కాళేశ్వరం కమిషన్ ముందు ఏదీ నోటి మాటగా చెప్పలేదు. అన్నీ సాక్ష్యాధారాలతో సహా సమర్పించాం. క్యాబినెట్ నిర్ణయాలు, వాప్కోస్ రిపోర్టులు, సీడబ్ల్యూసీ లేఖలు అన్నీ సమర్పించినట్లు హరీష్ రావు మీడియాకు తెలిపారు.

# ప్రభుత్వానికి 11 ఏళ్లు.. ప్రధాని మోదీ సంచలన ట్వీట్

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రధాని నరేంద్ర మోదీ 3.0 ప్రభుత్వానికి నేటితో ఏడాది పూర్తయ్యింది. గత ఏడాది జూన్ 9న మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారం చేశారు. మోదీ ప్రభుత్వానికి 11 ఏళ్లు పూర్తయిన సందర్భంగా 'వికసిత్ భారత్‌కా అమృత్ కాల్' అనే కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. ప్రధానిగా 11 ఏళ్ల పాలనపై నరేంద్ర మోదీ సోమవారం ఎక్స్ వేదికగా పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. సుపరిపాలన, అభివృద్ధిపై %చీణూ% సర్కార్ దృష్టిపెట్టిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. 11 ఏళ్లలో విభిన్న రంగాల్లో అనేక మార్పులు వచ్చాయన్నారు. సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్.. మా ఎన్డీఏ సూత్రం.. అదే లక్ష్యంతో ముందుకు వెళ్తామని ప్రధాని మోదీ స్పష్టంచేశారు. పాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఆర్థిక వృద్ధి నుంచి సామాజిక అభ్యున్నతి వరకు ప్రజల సమగ్ర పురోగతిపై దృష్టి సారించామని తెలిపారు. సమష్టి విజయం పట్ల గర్విస్తున్నా.. వికసిత్ భారత్ నిర్మాణానికి ముందుకెళ్తున్నామని మోదీ పేర్కొన్నారు. ఈ మేరకు ౼11%ముఖీయాటూవఙు% హ్యాష్ ట్యాగ్ తో ట్వీట్ చేశారు. గత 11 సంవత్సరాలలో తమ ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రతి పథకం పేదల సంక్షేమాన్ని నిర్ధారించడంపై దృష్టి పెట్టిందని మోదీ పేర్కొన్నారు. ఉజ్వల లేదా ప్రధానమంత్రి ఆవాస్, ఆయుష్మాన్ భారత్ లేదా భారతీయ జనౌషధి లేదా ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి అయినా, ఈ పథకాలన్నీ దేశప్రజల ఆశలను నెరవేర్చాయన్నారు. ఈ సమయంలో, పూర్తి అంకితభావం, సేవా స్ఫూర్తితో ప్రజల జీవితాలను సులభతరం చేయడానికి తాము అన్ని ప్రయత్నాలు చేసామని మోదీ తెలిపారు. గత పదకొండు సంవత్సరాలుగా అనేక సానుకూల మార్పులు వచ్చాయని.. ఇవి 'జీవన సౌలభ్యాన్ని' పెంచాయని మోదీ పేర్కొన్నారు. నమో యాప్ ఈ పరివర్తనాత్మక ప్రయాణంలో మిమ్మల్ని ఇంటరాక్టివ్ గేమ్‌లు, క్విజ్‌లు, సర్వేలు, సమాచారం, నిమగ్నం, స్ఫూర్తినిచ్చే ఇతర ఫార్మాట్‌ల ద్వారా వినూత్న పద్ధతిలో తీసుకెళు తుందని వివరించారు. ద

సుపరిపాలన – పరివర్తనపై స్పష్టమైన దృష్టి ని కేంద్రీకరించామని.. 140 కోట్ల మంది భారతీయుల ఆశీర్వాదాలు.. సమిష్టి భాగస్వామ్యంతో, భారతదేశం విభిన్న రంగాలలో వేగవంతమైన మార్పులను చూసిందని మోదీ పేర్కొన్నారు. 11 సంవత్సరాలుగా ప్రభుత్వం చేపట్టిన రైతు అనుకూల కార్యక్రమాలు ఎంతగానో ప్రభావం చూపుతున్నాయని, వ్యవసాయ సమాజానికి గౌరవం, శ్రేయస్సులో ఇది ఒక ముఖ్యమైన దశ అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నొక్కిచెప్పారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి, కిసాన్ ఫసల్ బీమా వంటి కీలక కార్యక్రమాలను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు.. వీటిని రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న ముఖ్యమైన చర్యలుగా అభివర్ణించారు. కనీస మద్దతు ధర (%మీశా%) నిరంతరం పెరుగుతుండటం వల్ల, దేశంలోని ఆహార ఉత్పత్తిదారులు తమ పంటలకు న్యాయమైన ధరలను పొందడమే కాకుండా, వారి ఆదాయంలో పెరుగుదలను కూడా అనుభవిస్తున్నారని

ప్రధానమంత్రి తెలిపారు. దేశంలోని కష్టపడి పనిచేసే రైతులకు సేవ చేయడం తన ప్రభుత్వానికి లభించిన గౌరవమని ప్రధాని మోదీ నొక్కి చెప్పారు. గత 11 సంవత్సరాలను గుర్తుచేసుకుంటూ, ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాలు రైతుల శ్రేయస్సును పెంచడమే కాకుండా వ్యవసాయ రంగం మొత్తం పరివర్తనకు దోహదపడ్డాయని ఆయన అన్నారు. "రైతు సంక్షేమం కోసం మా ప్రయత్నాలు రాబోయే కాలంలో మరింత శక్తితో కొనసాగుతాయి" అని మోదీ అన్నారు.